నేటి దినపత్రిక
# సూర్య అన్నమయ్య
www.suryaa.com
శనివారం | 30 ఆగస్టు 2025
పేజీలు 8







# జిల్లా కేంద్రం ఇప్పుడు గుర్తొచ్చిందా?

- రాజంపేట ప్రజలకు అన్ని తెలుసు..
- రాజంపేట ఎమ్మెల్యేగా రాజీనామా చేసి ప్రజల్లోకి రండి
- రాజంపేట ప్రజలను మభ్య పెట్టవద్దు
- వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానంచేసి అప్పటి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని నిలదీయలేకపోయారా?
- మాటతప్పను మనమతిప్పను అన్న మాజీ సీఎం రాజంపేటకు ఏం చేశారు ?
- మా నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు 2024లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తారు
- రాజకీయ మాయగాళ్లను ఇప్పుడే చూస్తున్నాం..
- ఎన్నికలలో ఓట్లు అడిగినపుడు గుర్తు రాలేదా?
- జగన్ మోసం చేసిన ఆయనకే భజన చెయ్యడం ఏమిటో

2లో




# నేడు జడ్పిటిసిగా ముద్దుకృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** నేడు ఒంటిమిట్ట జడ్పిటిసిగా ముద్దు కృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి పై టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన ముద్దుకృష్ణారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం జరిగింది. 30వ తారీఖున ముద్దుకృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం ఉండడంతో ఒంటిమిట్ట మండలం తో పాటు , ఇతర మండలాల నుండి టిడిపి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉంది. అలాగే ఈ ప్రమాణ స్వీకారానికి రాజంపేట టిడిపి ఇంచర్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తో పాటు పలువురు నాయకులు హాజరుకానున్నట్లు టిడిపి వర్గాలు తెలియజేసాయి. 30 ఏళ్లుగా విజయం లేని ఒంటిమిట్ట జడ్పిటిసిలో విజయం సాధించి టిడిపి జెడ్పిటిసి ప్రమాణ స్వీకారం చేస్తున్నాడంతో మండల వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# చెరువు తొట్టె కబ్జా



**15 సెంట్లు కొని 1.76 ఎకరాలకు స్కెచ్**

**-అన్నమాచార్య యూజీసీకి పంపిన నివేదికలో తేటతెల్లం**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం 1091/1 సర్వే నెంబర్లో ఉన్న 1.76 ఎకరాల చెరువుతొట్టె కబ్జాకు స్కెచ్ వేసేసింది. 1091/2లో ఉన్న 15 సెంట్లు కొనుగోలుచేసి మొత్తం సర్వేనెంబర్ తనదేనని చూపించు కుంటోంది. ఇప్పటికే ఆర్.ఎస్.ఆర్.లో చెరువుగా చూపిస్తున్న 1085లోని 18.86 ఎకరాలతోపాటు చుట్టూ ఉన్న చెరువు భూములను అందినకాడికి కబ్జా చేసేశారు. అయినప్పటికీ వారికబ్జాలు ఆగలేదు. ఆను కుని ఉన్నదంతా తనదేనన్నట్లు మరికొన్ని కబ్జాలకు స్కెచ్ రెడీచేశారు. అందులో 1091లోని

మిగతా 2లో




# త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

## -రామతీర్థం వద్ద అదుపుతప్పి లోయలో పడ్డ కారు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** కడప చెన్నై రహదారిలో ఏకశిలా నగరం ఒంటిమిట్ట రామతీర్థం దగ్గర ప్రమాదవశాత్తు కారు లోయలో పడిపోయింది. కడప ఎన్జీవో కాలనీకి చెందిన శ్రీనివాస్ కుమార్ వారి కుమార్తె లాస్యగా గుర్తింపు తన కుమార్తె చెన్నైలో విద్యాభ్యాసం చేస్తున్న లాస్య సెలవులు కావడంతో తన తండ్రి చెన్నై నుండి కడపకు వస్తున్ననేపథ్యంలో రాత్రి ఒంటిగంట సమయంలో సుమారు 100 అడుగుల లోయలో పడ్డ కారు వారి యొక్క లైవ్ లొకేషన్ 108 సిబ్బందికి తెలియజేయడంతో సకాలంలో స్పందించిన 108 సిబ్బంది లోయలో నుంచి రోప్ సాయంతో ఆ చిమ్మ చీకట్లో తమ ప్రాణాలు గానీ లెక్కచేయక రిస్క్ చేసి బయటికి తరలించిన వైనం కార్ బెలూన్ ఓపెన్ కావడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డ వైనంఒంటిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఈ ఎం టి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నాగబాబు పైలట్ విజయకుమార్ లకు కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలియజేశారు.

# చెరువు తొట్టె కబ్జా




**(మొదటి పేజీ తరువాయి)**భూమి ఒకటి. ఈ సర్వే నెంబర్లో మొత్తం 2 ఎకరాలు ఉంది. చెరువు ఆనుకుని ఉన్న 1.76 ఎకరాలను 1091/1 గా చూపి చెరువు తొట్టెగా పేర్కొన్నారు. చెరువు నీళ్లు రాని 15 సెంట్లను 1091/2 గా పట్టా కింద చూపారు. ఈ 15 సెంట్లను 2020లో అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కొనుగోలు చేసింది. పక్కనే ఉన్న 1.76 సెంట్లను కలిపేసుకున్నారు. ఈ ఏడాది జూలైలో యూనివర్సిటీ వాళ్లు యూజీసీ గుర్తింపు కోసం పంపిన నివేదికలో తమ భూములు చూపాల్సి రావడంతో లొకేషన్ స్కెచ్ లో ఈ సర్వే నెంబర్ మొత్తం చూపించేశారు. ఈ రకంగా ఈ కబ్జా వెలుగులోకి వచ్చింది. ఇంకో స్కెచ్ గురించి మరో కథనంలో తెలుసుకుందాం.



# జిల్లా కేంద్రం ఇప్పుడు గుర్తొచ్చిందా ?

**రాజంపేట,మేజర్ న్యూస్:** వైసీపీ నాయకులకు జిల్లా కేంద్రం ఇప్పుడు గుర్తు వచ్చిందా అని టీడీపీ నాయకులు ఎద్దేవా చేశారు.అనైతికంగా రాజంపేటకు అన్యాయం చేసి ,ప్రభుత్వ కార్యాలయాలు కూడా తరలించుకు పోతుంటే ఈ నాయకుల కు గుర్తు రాలేదా అని టీడీపీ నాయకులు వైసీపీ నాయకులను ప్రశ్నించారు.శుక్రవారం టీడీపీ కార్యాలయం లో కౌన్సిలర్ల , టిఎన్ఎస్ఎఫ్ మరియు పట్టణ అధ్యక్షులు ,సీనియర్ నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులు ముందు వైసీపీ కి రాజీనామా చేసి జిల్లా కేంద్రం గురించి మాట్లాడాలని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు వైసీపీ ప్రభుత్వంలో నిద్రపోయి ఆరోజు జడ్పీ చైర్మన్ గా ఉన్న ఆకే పాటీ అమర్నాథరెడ్డి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దగ్గరికి వెళ్లి రాజంపేటలో జిల్లా కేంద్రంగా ప్రకటించండి అని ఎందుకు అడగలేకపోయారనీ ప్రశ్నించారు.అదే నోళ్లు ఈరోజు మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ కలిసి తీర్మానం చేసి రాజంపేట జిల్లా కేంద్రంగా చేయండని చేస్తున్న నాటకాలు ప్రజలను మభ్య పెట్టడమే అని,వైసీపీ నాయకుల మాటలు చూస్తుంటే విడ్డూరంగా ఉందని, మీరు ప్రజలకు మేలు చేసే వారైతే ఈరోజు రాజంపేట ఎమ్మెల్యేగా రాజీనామా చేసి ప్రజల్లోకి రండి, వాస్తవాలు ప్రజలకు తెలియజేసి రాజంపేట అభివృద్ధికి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో అందరం కలిసి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కు వినతి పత్రం రూపంలో అందించి రాజంపేటను జిల్లాగా ప్రకటించాలని కోరుదామని తెలిపారు.వైసీపీ నాయకుల నాటకాలు చూస్తుంటే ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుందని,ఇప్పటికైనా ద్రోహం చేసిన వైసీపీ కండువా వదిలేసి స్వచ్ఛంధంగా ప్రజల తరుపున ముందు జగన్ ను నిలదీసి తరువాత తీర్మానాలు చెయ్యాలని వారు తెలియజేశారు.

# కలికిరి పట్టణానికి బస్ స్టాప్ కావాలి

**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి హైవేలో కలికిరి పట్టణానికి బస్ స్టాప్ కావాలి అని వైఎస్ ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి తెలిపారు. సూచిక బోర్డులు మరియు బస్ స్టాప్ లేనందున ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ వారు కలికిరికి సరైన బస్ స్టాప్ సూచికను కానీ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ లో లింకు కానీ లేకుండా చేయడం చాలా దారుణం అని అన్నారు. కలికిరి పట్టణం దాదాపు 20 సంవత్సరాల నుండి దినదిన అభివృద్ధి చెందుతూ వస్తూ ఉంది. విద్యాసంస్థలు పోలీస్ శాఖ శిక్షణ సంస్థలు వివిధ రకాల కళాశాలలో అత్యధిక జనాభా కలిగి ఉన్నారు.కావున నేషనల్ హైవే వారు స్పందించి చర్యలు తీసుకోవాలని, అలాగే రాయచోటి పుంగనూరు పీలేరు మదనపల్లికి సెంటర్లలో కలికిరి పట్టణం ఉన్నందున నాలుగు దిక్కులు కలుస్తాయి. కనుక నేషనల్ హైవే వారు స్పందించి, కలికిరి నుంచి తిరుపతి రోడ్డుకు పోవాలంటే దాదాపు 5 కిలోమీటర్లు పోయిన తర్వాత హైవేలో కలవడం మదనపల్లి రోడ్డుకు పోవాలంటే దాదాపు నాలుగు కిలోమీటర్లు తర్వాత కలవడం జరుగుతుంది. దీనివల్ల ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అందులోనూ సూచిక బోర్డు లేకపోవడం కొత్తవారికి సంధిగ్ధం గా ఉంది. కిలో మీటర్ల మేర ముందుకు సాగిపోయి తిరిగి రావడానికి గమ్యాలు సూచికలు లేక ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా ప్రయాణికుల కు మాత్రం బస్ స్టాప్ లేకుండా చేసి బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులు ఎక్కడ దిగాలో ఎక్కడ ఎక్కాలో ప్రయాణికులకు తెలియడం లేదు. కావున నేషనల్ హైవే వారు వెంటనే స్పందించి ప్రయాణికుల ఇబ్బందులు గమనించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు.

# విద్యుత్ సంస్కరణలతో ప్రజల సొమ్మును అదానికి దోచుపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**రాజంపేట, మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2000 సంవత్సరం ఆగస్టు 28న ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు గతంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉంటూ విద్యుత్ సంస్కరణలు తీసుకొని వస్తే అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి కమ్యూనిస్టు పార్టీ పిలుపు ఇవ్వడంతో లక్ష మందికి పైగా విద్యుత్ పోరాటంలో పాల్గొని రామకృష్ణ విష్ణువర్ధన్ బాలస్వామి లు పోలీసుల తూటాలకు అసువులు బాసిన అమరవీరులకు రాజంపేట బైపాస్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ సిపిఎం పార్టీలు వారికి నివాళులర్పిస్తూ అదే ఉద్యమ స్ఫూర్తితో మరలా ప్రజలపై భారాలు విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్, సిపిఎం జిల్లా నాయకులు రవికుమార్ లు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ 2000 సంవత్సరం ఆగస్టు 28న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వామపక్షాలు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో శాంతియుతంగా ర్యాలీ జరుగుతుండగా నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విచక్షణారహితంగా గుర్రాలతోతొక్కించి లాఠీలతో కొట్టించి కాల్పులు జరిపి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డిలను బలిచేశారని. అనేకమంది వామపక్ష నాయకులు కార్యకర్తలు పోలీసు లాఠీలకు, గుర్రాల దాడులకు, తుపాకి దెబ్బలకు గాయాల పాలయ్యారన్నారు. నాటి పోరాట ఫలితంగా చంద్రబాబు ప్రభుత్వం కోల్పోయిందని ఆనాడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా సంస్కరణలు యధావిధిగా అమలు చేసిందన్నారు. మనిషికి నిత్యం అవసరమైన విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టపరిచి, తక్కువ ధరలో ఉత్పత్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ బారాల ప్రభావం ప్రజలపై ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేస్తుందని జీవిత కాలంగా ఆందోళన సాగిస్తున్న పాలక ప్రభుత్వాలకు ఎన్నికల్లో మాత్రమే ఒక ప్రధాన అస్త్రంగా వాడుకొని అధికారంలోకి రాగానే వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి ప్రజలపై ఎడాపెడా చార్జీల మోత మోగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అనే పోరాటానికి నాయకత్వం వహించి అధికారంలోకి రాగానే మోదుడే మోదుడు అన్న చందంగా సర్చార్జీలు, ట్రూ అఫ్‌చార్జీలో, సర్దుబాటు చార్జీలు పేరుతో వినియోగం గోరంత, కరెంట్ బిల్లు కొండంత అన్న చందంగా విద్యుత్ ఛార్జీలు పెంచడమే కాకుండా విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ బాధ్యతలు నుండి పూర్తిగా తప్పుకొని అంబానీ, ఆదాని, షిరిడి సాయి లాంటి సంస్థలకు అధిక ధరకు ఒప్పందాలు చేసుకొని వాటి భారాన్ని కూడా ప్రజలపై రుద్దేందుకు సిద్ధం చేశారన్నారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రభావం ప్రజలపై తీవ్రంగా ఉన్నదని ప్రజలెవరు పెంచిన విద్యుత్ ఛార్జీలు కట్టరాదని, స్మార్ట్ మీటర్లు పగలగొట్టమనీ పిలుపునిచ్చిన చంద్రబాబు, లోకేష్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో వేల కోట్ల రూపాయలు అదనపు చార్జీల పేరుతో గత ప్రభుత్వంలో చేపట్టిన సంస్కరణలు యధావిధిగా అమలు చేస్తూ ప్రజలను పట్టిపీడిస్తోందన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తికి అవసరమైన వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ పాలక ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధంగా కార్పొరేట్ కంపెనీల నుండి ఆర్థిక ప్రయోజనాలు పొందేందుకు అడ్డగోలు విధానాలు రూపొందించి ప్రజలు మోయలేని భారం మోపుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు పెనుబారంగా మారిన విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేసే వరకు బషీర్ బాగ్ కాల్పులలో అమరవీరుల స్ఫూర్తితో మరో బషీర్ బాగ్ లాంటి పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## కోమటిపల్లెలో వినాయకునికి పూజలు



**సుండుపల్లి మేజర్ న్యూస్:** వినాయక స్వామికి టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్, కోడూరు అబ్జర్వర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు(గుట్ట బాబు) దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు అయన శుక్రవారం అయన వినాయక స్వామి వారిని దర్శించుకోగా గ్రామ యువకులు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ నాయుడు మాట్లాడుతూ వినాయక స్వామి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలని ఆ వినాయకుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటికే సుబ్బారామప్ప నాయుడు, మాజీ సర్పంచ్ పల్లా పెంచలయ్య, పల్లా పెద్ద వెంకటసుబ్బయ్య, పల్లా వెంకటసుబ్బయ్య,టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట నియోజకవర్గ కమిటీ మెంబెర్ గురిగింజకుంట రెడ్డి మల్లప్పానాయుడు, గురిగింజకుంట శ్రీనివాసులు నాయుడు, గురిగింజకుంట శ్రీరాములు నాయుడు, పల్లా రవితేజ, పల్లా చరణ్ తేజ్, పల్లా వెంకటసుబ్బయ్య, పల్లా పెద్దసుబ్బయ్య, ధరణికొటా రమణయ్య,పల్లా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధి పనులు



**వీరబల్లి, మేజర్ న్యూస్:** వీరబల్లి మండల పరిధిలోని వంగిమళ్ళ గ్రామం పెద్దూరు కస్పాలో వెలసి ఉన్న ఎల్లమ్మ తల్లి ఆలయం ఎదుట శుక్రవారం ఆలయ ప్రెసిడెంట్ ముసలయ్యగారి జనార్దన్ రెడ్డి ఆర్థిక సహకారంతో దాదాపు 40 అడుగుల వెడల్పుతో కాంక్రీట్ పనులను చేపట్టారు. ఆలయ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు సహాయ, సహకారం అందించడంతోపాటు దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆలయ ప్రెసిడెంట్ ముసలయ్యగారి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ ప్రెసిడెంట్ తేరంరెడ్డి రెడ్డప్ప రెడ్డి, ఆలయ కమిటీ సభ్యుడు వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మడుగులో పడి వ్యక్తి మృతి



**సుండుపల్లి మేజర్ న్యూస్:** రాచపల్లి వద్ద ఉన్న మడుగులో పడి చిన్న బిడికి చెందినబుక్కే రాముల నాయక్(70) మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు మాచి రెడ్డి గారి పల్లి పంచాయతీ చిన్న బిడికి చెందిన బుక్కే రామ్లు నాయక్ ఏడాది నుండి మతిస్థిమితం లేదని బుధవారం ఉదయం ఇంటి నుండి వెళ్లిపోయాడని శుక్రవారం ఉదయం రాచపల్లి సమీపంలో పించానది మడుగులో శవమైనీటిలో తేలుతూ ఉండడంతో గ్రామస్తులు అతన్ని బయటకు తీసారని తెలిపారు మృతి చెందిన బుక్కే రామ్లు నాయక్ కుటుంబ సభ్యుల సమాచారం మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో రైతు దుర్మరణం...

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** ఆర్టీసీ బస్సును ఓ ద్విచక్ర వాహనం ఢీకొని రైతు దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని కోటకొండలో వెలుగు చూసింది. మదనపల్లెకు చెందిన ఆర్టీసీ బస్సు శుక్రవారం మధ్యాహ్నం గాలివీడు నుండి మదనపల్లికు వెళుతుండగా కోటకొండ సమీపంలో కురవపల్లి క్రాస్వద్ద రెడ్డి కోట పంచాయతీ కొప్పులవారిపల్లెకు చెందిన రైతు శ్రీనివాసరెడ్డి తన ద్విచక్ర వాహనంలో కోటకొండకు ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సును ఢీకొన్నాడు.ఈ సంఘటనలో శ్రీనివాసరెడ్డి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన మృతి పై ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# సిద్ధవటం పెన్నమ్మ ఒడిలోకి చేరిన గణనాథులు





**సిద్ధవటం మేజర్ న్యూస్:** వినాయక చవితి వేడుకల్లో భాగంగా గత మూడు రోజులుగా గ్రామాల్లో పూజలు అందుకున్న గణనాథులు శుక్రవారం సాయంత్రం సిద్దవటం హై లెవెల్ వంతెన దగ్గర పెన్నమ్మ ఒడిలోకి భక్తిశ్రద్ధలతో నిమర్జనం కార్యక్రమం వైభవంగా జరిగింది హై లెవెల్ వంతెన పై నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కడప మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి బాలస్వామి రెడ్డి ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ బాబు, మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు భక్తులు మాట్లాడుతూ వాడవాడలా వినాయకుని ప్రతిమలు నిలపడం ఎంతో సంతోషకరంగా ఉందని అలాగే ప్రతి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమాలు చాలా ఘనంగా జరిగాయని ఈరోజు శుక్రవారం సిద్ధవటం పెన్నా నదిలో నిమజ్జనం చేయడం చాలా సంతోషంగా ఉందని జై బోలో గణేష్ మహరాజ్కీ అంటూ కేవలంతులతో రంగులు చల్లుకుంటూ బ్యాండ్ మేళాలతో సంబరాలతో ఊరేగింపుగా గణనాథుని నిమజ్జనం జరిగాయని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు

## మేళ తాళాల నడుమ వినాయక నిమజ్జనం

**చిట్వేలి, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాలు శుక్రవారం, మూడవరోజు సందర్భంగా నిమజ్జనానికి వినాయకుని విగ్రహాలు బయలుదేరాయి. మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామ సమీపాన ఉన్న ఎల్లమరాజు చెరువు వద్ద నిమజ్జనానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కానీ అక్కడ విద్యుత్ ఏర్పాటు చేయకుండా పోవడం వలన చీకటి పడ్డాక కాస్త ఇబ్బంది పడ్డ భక్తులు ట్రాక్టర్ లైట్ల ద్వారా నిమజ్జనం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతానికి మండల వ్యాప్తంగా నూటికి 25% శాతం విగ్రహాలు నిమజ్జనానికి వెళ్లినట్లు సమాచారం. మిగిలినవి ఐదవ రోజు 9వ రోజు పూర్తిస్థాయిలో నిమజ్జనం కార్యక్రమాలు నిర్వహించవచ్చని అధికారులు అంచనా ఏది ఏమైనా గత ఏడాదితో పోలిస్తే ప్రశాంత వాతావరణంలో వినాయకుని నవరాత్రులు గ్రామస్థాయి నుండి భక్తిశ్రద్ధలతో జరుపుకున్నట్లు సమాచారం. ఇకనైనా విద్యుత్, ఒక నీటిలో వదిలే పరికరం యంత్రాన్ని ఏర్పాటు చేస్తే మంచిదని విగ్రహాలు చెరువు వద్దకు తీసుకువెళ్లే ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు.





## పించనుదారులు అర్జీలు తప్పనిసరిగా సమర్పించాలి



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలంలో నోటీసులు అందుకున్న పించనుదారులు తమ పించను పొందేందుకు తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయంలో అర్జీలు సమర్పించాల్సిందిగా తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నుంచి నోటీసులు అందుకున్నవారు సమయానికి స్పందించి అర్జీలు ఇవ్వకపోతే భవిష్యత్తులో పించను పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని ఆయన హెచ్చరించారు. తమ అర్జీలు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించిన వారికి వచ్చే నెల ఒకటో తారీఖునే పించన్లు అందజేయబడతాయని ఆయన స్పష్టం చేశారు. నోటీసులు అందుకున్న పించనుదారులందరూ నిర్ణీత గడువులోపే తమ వివరాలు సమర్పించి ప్రయోజనం పొందాలని కోరారు. ఈ విషయంపై గ్రామ స్థాయి నాయకులు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని బొబ్బిలిరాయుడు సూచించారు.

## ఐవిఆర్ఎస్ స్వామిత్వ పనులను పరిశీలించిన డివిజనల్ పంచాయతీ అధికారి భాస్కర్

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట గ్రామపంచాయతీ యందు ఒంటిమిట్ట గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటింటా చెత్త సేకరణ జరుగుతున్నదా లేదా డివిజనల్ పంచాయతీ అధికారి భాస్కర్ ఒంటిమిట్ట గ్రామం ఆకస్మిక తనిఖీ చేశారు తదుపరి నిజాయితీ కార్యదర్శులతో ఫోను ద్వారా మాట్లాడి స్వామిత్వ కార్యక్రమం పై చర్చించి సూచనలు సలహాలు జారీ చేసినారు ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ సేవలను అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## సామాజిక తనిఖీపై ప్రజావేదిక వాయిదా

### - ఎంపీడీవో కృష్ణవేణి వెల్లడి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏప్రిల్ 01,2024 నుండి మార్చి 31,2025 వరకు మండలంలోని15 గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో జరిగిన సామాజిక తనిఖీపై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరగవలసిన ప్రజావేదిక కార్యక్రమం సెప్టెంబర్ మూడవ తేదీ (బుధవారం)కి వాయిదా పడినట్లు బి.కొత్తకోట ఎంపీడీవో కృష్ణవేణి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా బి.కొత్తకోట మండలంలో ఏడాదిలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ జరిగిందని,ఈ సామాజిక తనిఖీలో గుర్తించిన అంశములపై ఉపాధి హామీ కూలీలు,ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు సెప్టెంబర్ 3వ తేది ఉదయం 10 గంటలకు,ఎంపిడిఓ కార్యలయపు ఆవరణంలో సామాజిక తనిఖీ కార్యక్రమంపై ప్రజావేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ ప్రజావేదికకు ఉపాధి హామీ కూలీలు ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆమె కోరారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



**ములకలచెరువు మేజర్ న్యూస్ :** ములకలచెరువు, కురబలకోట మండలంలోని పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో వాడుక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం గర్వకారణమని అన్నారు.తెలుగు సాహిత్యాన్ని, తెలుగు భాష తీయదనాన్ని సామాన్యుడికి చేర్చిన ఘనత ఆయకే సొంతమని కొనియాడారు.తెలుగు భాష వికాసానికి గిడుగు రామ్మూర్తి అందించిన సేవలు మర్చిపోలేనివి.తెలుగు భాషలో గ్రాంథిక వాదాన్ని తొలగించి,వ్యవహారిక వాదానికి శ్రీకారం చుట్టిన మహా మేధావి ఆయన.18 ఆగస్టు 29న ఆయన జన్మించారు. చరిత్ర విభాగంలో అధ్యాపకుడిగా పని చేశారు. సంప్రదాయక విద్య కంటే ఆధునిక విద్యలో విశాల దృష్టి అవరమని చెప్పారు. ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు పరభాషా వ్యామోహంలో పడిపోతున్నారు.తెలుగులో రాయడం, చదవడం, మాట్లాడడాన్ని మర్చిపోతున్నారు.దీంతో సొంత గడ్డపైనే తెలుగు పరాయి భాషగా మిగిలిపోయింది. తెలుగు భాష యాసలో పలు రకాలున్నాయి. వీటిలో రాయలసీమ యాస ప్రత్యేకమైనది.ఆ భాషకున్న శక్తితోనే కవులు, రచయితల సాహిత్యంలో తెలుగు భాషకు ఊపిరి పోసింది అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాటలు,ఆటలు పోటీలు మరియు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో నాటకాలు, నుత్యాలతో పాఠశాల ప్రాంగణం దద్దరిల్లింది,ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.విద్యార్థులకు విందు భోజనాలు ఏర్పాటు చేశామనితెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమ్మడి వెంకట రమణ, నిర్మల, ఎస్ఎంసి చైర్మన్ రెడ్డెప్ప, ప్రిన్సిపల్ రఫియా ఫర్వీన్, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి,పిఈటీసుమలత, ఫర్జాన, షబానా, పుష్ప, రమ్య,రత్నప్రియ,భానుప్రియ,మమత,చంద్రిక, అరుణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను శుక్రవారం విజిలెన్స్ సిఐ నారాయణప్ప, మండల వ్యవసాయ అధికారిని స్రవంతి లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణదారులు సరఫరా చేస్తున్న ఎరువుల వివరాలు, క్రిమి కీటక మందుల వివరాల రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా దుకాణదారులు నిలువ ఉంచిన గోడౌన్లను పరిశీలించారు.రైతులకు అవసరమైన యూరియా తో బాటు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచాలని ఎరువుల దుకాణదారులకు తెలియ జేశారు.ఈ సందర్భంగా విజిలెన్స్ సీఐ నారాయణప్ప మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రవేటు డీలర్ల వద్ద కూడా యూరియా రైతులకు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు.రైతులకు యూరియా సరఫరా చేయకుండా ఎవరైనా దుకాణదారులు ఇబ్బందులు పెట్టినా, అధిక ధరలకు యూరియా అమ్మకాలు జరిపినా వెంటనే మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మనపల్లి మండలంలో ఎమ్మెల్యే జహా సుడిగాలి పర్యటన

– పలు అభివృద్ధి పనులకు శ్రీకారం,సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** నిమ్మనపల్లి మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి,లబ్ధిదారులకు సీఎం సహాయ అనేది చెక్కులను అందజేశారు.ఇందులో భాగంగా రాచవేటివారి పల్లిలో సచివాలయం వద్ద మరియు నరసింహ రెడ్డి ఇంటి వద్ద ఎన్ఆర్ఈజీఎస్ కింద వేసిన సిసి రోడ్లను శిలాఫలకాలు వేసి ఆవిష్కరించారు. తదనంతరం వడ్డిపల్లిలో రక్షిత మంచినీటి సరఫరా పథకం కింద త్రాగినీటి బోరును స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.గుండ్లబురుజు,క్రిష్టియన్ పేట నందు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేశారు.అదేవిధంగా మాచిరెడ్డిగారి పల్లిలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.90 వేల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం రెడ్డివారిపల్లి గ్రామంలోని దివిటివారి పల్లి, వెంకోజిగారి పల్లి,సైదాపేట,సింగం వారి పల్లెలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద బాధితు లకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామని స్పష్టం చేశారు.అనంతరం టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.ముఖ్యంగా నిమ్మనపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, ఇందుకోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నిమ్మనపల్లి మండల అధ్యక్షులు రమణ, మాజీ మండల అధ్యక్షులు రాజన్న,గౌనివారి శ్రీనివాసులు,మాజీజడ్పిటిసిలురెడ్డెప్ప రెడ్డి,సుజాత, సుధాకర్ రావు,మాజీ సర్పంచులు రఫీ,రమణ, లక్ష్మన్న, సర్పంచ్ మధు,మల్లికార్జున, వేణుగోపాల్, నరసింహారెడ్డి,పిల్లి రవి,శివకృష్ణ,వీరభద్ర బాబు, ఉదయ్ కుమార్,చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగు భాషా,జాతీయ క్రీడా దినోత్సవం



**పీలేరు మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం వేపుల బైలు గ్రామం జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధరం మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాష కోసం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1966 నుండి ఆయన జయంతి ఆగస్టు 29వ తేదీనీ తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారనీ , భారతదేశంలో తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య నాలుగో స్థానంలోనూ మరియు ప్రపంచ భాషలలో 15వ స్థానంలో ఉందని , 2008వ సంవత్సరంలో తెలుగు భాషకు భారత ప్రభుత్వం ప్రాచీన భాషా హోదా ఇవ్వడం జరిగింది అని మరియు శ్రీకృష్ణదేవ రాయలు తెలుగు భాష అభివృద్ధి కోసం కృషి చేశారు దేశభాషలందు తెలుగు లెస్స అని అలాగే అష్ట దిగ్గజాలు అనే కవులను పోషించి తెలుగు భాష అభివృద్ధికి గణనీయంగా కృషి చేశారని తెలియ జేశారు.అలాగే తెలుగు భాష ఉపాధ్యాయులు అశోక్ కుమార్ గిడుగు వెంకట రామమూర్తి సేవలను కొని యాడారు,తెలుగుభాషయొక్క ఆవశ్యకతను తెలుగు భాషను కాపాడుకోవాల్సినటు వంటి ఆవసరం గురించి తెలియజేశారు . అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు సురేంద్రనాథ్ మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం జరుపు కుంటున్నామని ఈయన హాకీలో దాదాపు 400 గోల్స్ చేయడమే కాకుండా ఒలంపిక్స్లో భారతదేశానికి మూడుసార్లు స్వర్ణం సాధించడంలో విశేష మైనటువంటి కృషి చేయడం జరిగిందని వారి యొక్క సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం పద్మ విభూషన బిరుదును ఇచ్చి సత్కరించడం జరిగిందనీ కావున పిల్లలు కూడా మంచి దేహదారుద్యము ఆరోగ్యము క్రీడా స్ఫూర్తి మరియు జాతీయ సమైకృత కోసం పాటుపడాలని దానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షరీఫ్, లక్ష్మీదేవి ,రామమూర్తి ,రమణయ్య, ఆనందరాజు ,ఫరూక పాల్గొన్నారు ఇంకా విద్యార్థిని విద్యార్థులు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులు ధరించి హాజరయ్యారు.

# జిల్లా కోసం మా వంతు సహకారం అందిస్తాం

## టిడిపి ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి



**రైల్వేకోడూరు రూరల్ మేజర్న్యూస్** : రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి,కుడాచైర్మన్ ముక్కారూపానందరెడ్డి రాజంపేటను జిల్లా కేంద్రంగా సాధించాలనే ప్రయత్నానికి తన వంతు సహకారం అందిస్తానని కుడా ఛైర్మన్ హామీ ఇచ్చారు. బుధవారం రాజంపేట జిల్లా జాయింట్ ఆక్షన్ కమిటీనాయకులుఆయన స్వగ్రామం ముక్కావారి పల్లెలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అన్ని అర్హతలు కలిగిన రాజంపేటను జిల్లా కేంద్రంగా చేస్తే మొట్ట మొదటగా కోడూరు నియోజకవర్గ ప్రజలు ఆనందపడతారని ఆయన నాయకులతో అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తోపాటు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ ఉద్యాన కళాశాలలో తెలుగు భాష దినోత్సవం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం అనంతరాజు పేట ఉద్యాన కళాశాలలో శుక్రవారం గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్ గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయనచేసినసేవలను గురించి కొనియాడారు. వ్యవహారిక భాషాభివృద్ధికి ఆయన చేసిన గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఓఎస్ఏ డాక్టర్ ముకుందలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ హరి మల్లికార్జున రెడ్డి, డాక్టర్ నిశ్చల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక మానసిక ఆరోగ్యానికి విద్యార్థులకు క్రీడలపై ప్రాముఖ్యత

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యం భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగినాయి.ఈ సందర్భంగా ఈ వేడుకల్లో విద్యార్థుల శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడల ప్రాముఖ్యతను గురించి ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాములపాటి సుబ్బరాయుడు నాయుడు తన అన్న జ్ఞాపకార్థం విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. వంద మీటర్ల పరుగు, చెస్ పోటీల విజేతలకు ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు నాయుడు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు ఆటలలోను రాణించాలి: ప్రధానోపాధ్యాయులు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** విద్యార్థులందరూ వారి చదువుతోపాటు ఆటలలోను మంచి ప్రతిభను కనబరిచాలని ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు తెలిపారు.నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్వేల్ నందు మాతృభాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవంలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా గిడుగు రామ్మూర్తి మరియు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, గిడుగు రామ్మూర్తి తెలుగు భాషకు చేసిన కృషికి గుర్తుగా ఆయన యొక్క జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని, మాతృభాషఅమ్మ భాష వంటిదని అన్నారు. అలాగే జాతీయ క్రీడా దినోత్సవం హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ జన్మదిన సందర్భంగా జరుపుకోవడం జరుగుతుందని, భారతదేశం యొక్క ఖ్యాతిని క్రీడారంగంలో ప్రపంచ నలుమూలల వ్యాపించేలా చేసి,హాకీ నందు ప్రపంచ కప్ సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టారన్నారు.తెలుగు భాష ఉపాధ్యాయిని శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి తెలుగు భాష పైన చిన్నచూపు చూస్తున్నారని,"దేశ భాషలందు తెలుగు లెస్స" అని నాటి శ్రీకృష్ణదేవరాయలు మన తెలుగు గురించి వర్ణించారని, అలాంటి తెలుగు భాషను మరవవద్దని అన్నారు. సీనియర్ భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ చదువుతోపాటు క్రీడలలో రాణించడం ద్వారా శారీరక మానసిక అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం మాతృభాషా దినోత్సవం పురస్కరించు కొని, విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు, క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్,తిరుమల విశ్వనాథం, రాజేష్ శేఖర్, పెంచలయ్య, పురుషోత్తం చంద్ర, వెంకటరమన ,రఫీ, చెన్నయ్య, సోఫియా, కళావతి, సుహాసిని, గీతా రాణి, శిల్పకళ, సుజాత, సునీత, మొదల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా, క్రీడా దినోత్సవ వేడుకలు



**నందలూరు,మేజర్న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం నిర్వహించిన తెలుగు భాషా, క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో రాయచోటి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి లంకాయ గారి నాగయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు భాషకు గొడుగు వంటి వాడని, మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడా మాంత్రికుడిగా భారతదేశానికి ఎనలేని సేవలు అందించాడని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, తెలుగు ఉపాధ్యాయిని గీత, వ్యాయామ ఉపాధ్యాయురాలు గౌరీ, తెలుగులో పరిశోధక డాక్టరేట్ పట్టా పొందిన డాక్టర్ శర్వాణి లను డిప్యూటీ డీఈవో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో మౌలాని, ప్రత్యూష, హర్షిణి, మాళవిక, భావన, తెలుగు తల్లి వేషధారణలో చిన్నారి అలరించారు. చక్కటి ప్రతిభ కనబరుస్తూ గేయాలు పద్యాలతో అలరించిన వీరికి డిప్యూటీ డీఈవో నాగయ్య చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, శిల్పి ఆనందచారి, జి.వి. ప్రసాదరావు, గొంటు ముక్కల వెంకటరమణ, మస్తాన్, జ్యోతి ప్రియ, ఆర్. వి. రమణమ్మ, విజయ కుమారి,గాయత్రీదేవి,షాకీర్ హుస్సేన్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

# అక్షర ఆంధ్ర ఉల్లాస్ ద్వారా అక్షరాస్యత

## విద్యాశాఖాధికారి కృష్ణయ్య




**వీరబల్లి ,మేజర్న్యూస్ :** వీరబల్లి మండలం అక్షర ఆంధ్ర ఉల్లాస్ ద్వారా అక్షరాస్యత పెంచాలని మండల విద్యాశాఖాధికారి కృష్ణయ్య తెలిపారు.శుక్రవారం నాడు మండల పరిషత్ సభా భవనంలో మండల స్థాయిలో ఇంచార్జ్ యం.పి.డి.ఓ. బసిరెడ్డి అధ్వర్యంలో జరిగిన వాలంటరీ టీచర్లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుచు వీరబల్లి మండలంలోని 2380 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులు చేయడమే లక్ష్యంగా ఉందన్నారు.అందుకు గాను మండల వ్యాప్తంగా 238 అక్షర కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వెలుగు ఏపీయం ఖాదర్ వలి మాట్లాడుచు మహిళా సంఘాలలోని నిరక్ష్యారాస్యులను గుర్తించి ఒక్కొక్క కేంద్రంలో 10 మంది చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు 2 గంటలు వీడియో చిత్రాలా ద్వారా కుటుంభం, ఆచారాలు, పరిశుభ్రత, ఆరోగ్యం, ఎన్నికలు, పిల్లలపెంపక, చట్టాలపైఅవగానకల్పించడం,డిజిటల్ లావాదేవీలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఐ.సి.డి.ఎస్. అధికారిని సరస్వతమ్మ మాట్లాడుచు పిల్లలపెంపకం మన భాధ్యతపై వివరించారు. అంగన్వాడీ పాఠశాలల్లో లభించేపోషకవిలువలతోకూడిన ఆహారం అర్హులందరికీ అందేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు నాగేంద్ర, కృష్ణయ్య, సుధాకర్, గంగాధర్, ఉపాధిహామీ ఈసీ ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, విఓఏ లు, వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు.




# వినాయక విగ్రహాల వద్ద డీజేలు,అశ్లీల నృత్యాలు చేస్తే చర్యలు : డీఎస్పీ మహేంద్ర



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం ,తంబళ్లపల్లె మండలాలలో శుక్రవారం మదనపల్లి డిఎస్పి మహేంద్ర, సీఐ వెంకటేశులు, ఎస్సైలు నరసింహుడు, ఉమామహేశ్వర్ రెడ్డి కలిసి మండలాలలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను ఆయన పరిశీలించారు.సర్కిల్ పరిధిలో 504 విగ్రహాలు ఉంచారని, ఇందులో భాగంగా ఉత్సవ కమిటీలకు పలు సూచనలు అందజేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎక్కువ శబ్దం లేకుండాపూజలునిర్వహించుకోవాలన్నారు.నిమజ్జనంరోజున రాత్రి పొద్దుబోయేదాకానిమర్జనాలుజరపకూడదని,పోలీసులుచెప్పిన మార్గంలో వెళ్లాలన్నారు. నిబంధనలకువిరుద్ధంగా డీజేలు, పెట్టి గ్రామాలలో వర్గాలై ఘర్షణలు జరిపిన, అశ్లీలనృత్యాలుచేసినఎవరైనా ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వం విద్యాసంస్థల అధినేత ప్రభాకర్ రెడ్డికి అరుదైన పురస్కారం

## – రాయల్ పర్సనాలిటీ ఆఫ్ ఇండియా అవార్డు ప్రదానం




**కురబలకోట,మేజర్న్యూస్ :** విశ్వం విద్యాసంస్థల అధినేత ఎం.ప్రభాకర్ రెడ్డికి అరుదైన పురస్కారం లభించింది.దుబాయ్ యూఏఈలోని జెనెసిస్ అల్టిమా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిష్టాత్మక నిర్వహించిన కార్యక్రమంలో రాయల్ పర్సనాలిటీ ఆఫ్ ఇండియా అవార్డు ప్రదానం చేశారు.ఈ అవార్డు భారతదేశానికి చెందిన విశిష్ట వ్యక్తులకు సంబంధించిన వ్యక్తిత్వాలకు తమ రంగాలలో విశేష కృషి చేసి సమాజానికి మేలు చేసిన ప్రముఖులకు అందజేయబడుతుంది.ఈ అవార్డును ఎం.ప్రభాకర్ రెడ్డికి విద్యారంగంలో సాధించిన అసాధారణ విజయాలు,సమాజానికి అందిస్తున్న సేవలు మరియు విద్యా అభివృద్ధిలో పోషిస్తున్న విశిష్ట పాత్రను గుర్తించి అందజేశారు.తను నివసిస్తున్న రూరల్ ఏరియాలో,రూరల్ విద్యార్థులకు అత్యాధునికసౌకర్యాలతోవిద్యా వసతులు కల్పించి, వారికి మంచి చదువు చెప్పించి వారిని ఉన్నతమైన ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో ఆయనకు ఉన్న పట్టుదలకు ఆయన చేసిన కృషికి ఈ అవార్డు వచ్చినదని డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్ప తెలియజేశారు.ఈసందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ గౌరవం తనకే కాకుండా విశ్వం సంస్థలబృందానికివిద్యార్థులకుచెందుతుంద న్నారు. ఇంతటిప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం గర్వంగాఉందని,ఈఅవార్డుతన బాధ్యతను మరింత పెంచిందని,అలాగేభవిష్యత్తులో మరిన్ని విద్యా సంస్కరణలకోసంకృషిచేస్తాననిఆయన వెల్లడించారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం

**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారంతెలుగుభాషాదినోత్సవవేడుకలుఘనంగాజరిగాయి.ఈ సందర్భంగా యన్.క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తిజయంతినితెలుగు భాష దినోత్సవంగా జరుపుకుంటా మన్నారు. అందరికీఅర్థమయ్యేభాషను ప్రోత్సహించడమే వ్యవహారిక భాషా ఉద్యమమని, దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలచే, ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్అని విదేశీయులచేకొనియాడ బడిందన్నారు.మనతెలుగు భాష,ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడుతున్న భాషలలో మన భాష 16వ అతి పెద్ద భాష అనిగుర్తుచేశారు.కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఉద్యోగావకాశాలపై మిట్స్ యూనివర్శిటీలో అవగాహన సదస్సు





**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)లోని ప్లేసెమెంట్ విభాగం వారు శుక్రవారం బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మురళి పగడాల, సి.ఈ.ఓ,ప్యారిటెక్ సాఫ్ట్ అండ్ అఛీవర్స్ ఐ.టి బెంగళూరు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలను గ్రహించి,వాటికి తగిన ప్రణాళికలు రూపొందిచుకోవాలన్నారు.విద్యార్థులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో "పటిమ" మాత్రమే కాకుండా "ఖచ్చితత్వం"పైకూడాదృష్టి పెట్టాలని, అందుకోసం వారు ఓర్పుతో శ్రమించాలన్నారు. మొదటగా వారు ఎంచుకొనే ఫీల్డ్ ఎంతో ముఖ్య మని,ఆ ఫీల్డ్ లోనే ఉన్న ఒడుదుకులను సైతం వారు అర్థం చేసుకొనేలాఉండాలన్నారు.విద్యా ర్థులు ముఖ్యంగా ఇంటర్వ్యూల సమయంలో వారు వెళ్లే పరిశ్రమ అంచనాలనుఅర్థంచేసుకోవడం,సాంకేతిగా పరిజ్ఞానాన్ని పెంపొందిచు కోవడం చాలా ముఖ్యమన్నారు. ఇంటర్వ్యూ సవాళ్లను సమర్థవంతంగా నావిగేట్ చేయడానికి అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అవసమని, ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై ఆచరణాత్మక మార్గదర్శ కత్వం రోజు మరియు దానికి ముందు విద్యార్థులు ఇంటర్వ్యూ ప్రిపరేషన్ యొక్కసూక్ష్మనైపుణ్యాలపై విలువైన అంతర్దృష్టులను కనుగొనడం విజయానికి అవసరమైన కీలక నైపుణ్యాలువ్యూహాలనుపైవిద్యార్థులకునొక్కి చెప్పాడు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్,ప్లేసెమెంట్స్ కోఆర్డినేటర్ జయ చంద్ర,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి గ్రామంలో వినాయకుని నిమజ్జనం కార్యక్రమం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జనం కార్యక్రమం జ్యోతి గ్రామంలో బుధవారం ఉదయం వినాయకుని ప్రతిమను ప్రతిష్ఠించి మూడు రోజులుగా గణనాధునికి పూజలు నిర్వహించి శుక్రవారం సాయంత్రం గ్రామస్తులు నిమజ్జనానికి వినాయకుని తరలించడం జరిగిందన్నారు ముఖ్యఅతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఇండ్లు త్వరగా నిర్మించుకోవాలి

**ఎంపీడీవో సుధాకర్ రెడ్డి**



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** ఇండ్లు మంజూరైన వారు పనులు ప్రారంభించి త్వరగానే నిర్మించుకోవాలని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలియజేశారు శుక్రవారం బాగంపల్లి సచివాలయంలో ఇండ్లు మంజూరైన వారికి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంజూరైన ఇండ్లను పునాదులు వరకు వేసుకొని నిలిపివేశారని వాటిని తొందరగా నిర్మించుకోవాలన్నారు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలియజేశారు పది రోజుల లోపల ఇంటి పనులు ప్రారంభించాలని ఆర్థిక సమస్యలు ఉన్న తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు

## శ్రీకోదండ రామాలయానికి లోకేష్ కొణిదెల ఆర్థిక సహాయం

**– ఆలయ కమిటీకి రూ.50 వేలు అందజేసిన టిడిపి యువనేత**

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ యువనేత లోకేష్ నాయుడు కొణిదెల మదనపల్లి మండలం,పోతబోలు పంచాయతీ హరిజనవాడలోని శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మాణానికి తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు.ఆలయ పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.45 లక్షలు మంజూరు చేయగా,లోకేష్ కొణిదెల ప్రత్యేకంగా ఆలయాన్ని సందర్శించి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా లోకేష్ కొణిదెల మాట్లాడుతూ ఈ పురాతన దేవాలయం పునర్నిర్మాణానికి ఎల్లప్పుడూ తన పూర్తి సహకారం ఉంటుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.అదేవిధంగా నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి,ఆలయాల నిర్మాణానికి తనవంతు సహాయ,సహకారాలు అందజేస్తానని స్పష్టం చేశారు.దీనిపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వినాయక చవితి మండపానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు,మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్,రాజేష్ రాటకొండ,మదనపల్లి తెలుగుదేశం నాయుకులు పాల్గొన్నారు.



## విశ్వం పాఠశాలలో ఘనంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం

**– ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు**




**కురబలకోట,మేజర్ న్యూస్ :** మన మాతృభాష తెలుగు యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని మరియు భాషా వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి విశ్వం స్కూల్ సీబీఎస్సీలో శుక్రవారం తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ప్రతి సంవత్సరం గొప్ప రచయిత మరియు తెలుగు భాషావేత్త గిడుగు రామమూర్తి జన్మదినాన్ని తెలుగు దినోత్సవంగా జరుపుకుంటారు.మనం మాట్లాడే భాష అయినా తెలుగు భాషను అభివృద్ధి చేయడంలో ఆయన అవిశ్రాంత కృషికి నివాళిగా పాండిత్య భాష గ్రాంధిక భాషకు విరుద్ధంగా సామాన్యులకు అర్థమయ్యే భాషను వ్యావహారిక భాష ఉపయోగించాలనే లక్ష్యాన్ని ఆయన సమర్థించారు.మాతృభాషను కాపాడుకోవడం మరియు నేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేయడానికి విద్యార్థులు నృత్యం,నాటకం మరియు గానం,పద్యాల పోటీలు,వ్యాసరచన పోటీలు, తెలుగు గేయములు వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రోజ్లిన్ ప్రియా తెలుగు భాష ప్రాముఖ్యతను గూర్చి కొనియాడారు.అకాడమిక్ అడ్వైజర్ కాశయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తెలుగు భాషను స్పష్టంగా మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ జీవన్ తెలుగు భాష గొప్పతనాన్ని,మాధుర్యాన్ని గురించి తెలుపుతూ విద్యార్థులందరూ తెలుగు స్పష్టంగారాయడంలోనూ చదవడంలోనూ అభివృద్ధి చెందాలనిఆశించారు.విశ్వం స్కూల్ యాజమాన్యం ఎం.ప్రభాకర్ రెడ్డి విద్యార్థులందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రిన్సిపల్ రోజ్లిన్ ప్రియా,ఉపాధ్యాయ బృందానికి,ముఖ్యంగా తెలుగు ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.




## పండుగ వాతావరణంలో శ్రీదుర్గ మెడికల్స్ ప్రారంభోత్సం

**– హాజరైన శ్రీరామ్ చినబాబు,మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరు గట్టువారిపల్లి నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీదుర్గ మెడికల్స్ ప్రారంభోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరిగింది.మెడికల్స్ నిర్వాహకులకు ప్రభు,పరిమళల ఆహ్వానం మేరకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టిడిపి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ జిల్లా వికలాంగుల అధ్యక్షుడు సుబ్రమణ్యం రెడ్డి,సహదేవ, సూరి, అమర బండి,పసుపులేటి వరప్రసాద్,తేజ,భాను, గుర్రప్ప బీజేపీ యువ నాయకులు సింహం శ్రీకాంత్,సికిందర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు, దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో అనుభవం కలిగిన ప్రభు గౌడ్,పరిమళలు నీరుగట్టువారి పల్లెలో శ్రీదుర్గ మెడికల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు.ప్రజలకు నాణ్యమైన, చక్కగా పనిచేసే మందులను అందించి అందరి ప్రశంసలు అందుకోవాలని ఆకాంక్షించారు. అనం తరంమెడికల్స్‌నిర్వాహకులు ప్రభు గౌడ్,పరిమళలు మాట్లాడుతూ శ్రీదుర్గా మెడికల్స్ నందు అన్ని రకాల జబ్బులకు మందులు అందుబాటులో ఉన్నా యన్నారు.అదేవిధంగా చిన్నపిల్లల ఎదుగుదల, పెద్దల శారీరక పుష్టికి అవసరమైన పోషకాహార పౌడర్లు మావద్ద సరసమైన ధరలకే లభిస్తాయ న్నారు.ముఖ్యంగా నీరుగట్టువారిపల్లెలో చేనేతకార్మికులుఎక్కువ సంఖ్యలో జీవిస్తున్నారని, వారిని దృష్టిలో ఉంచుకుని దుర్గా మెడికల్స్ ప్రారంభించడం జరిగిందని వారు వెల్లడించారు.

## తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి సేవలు అమూల్యం

**– తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ టి.సాయి శంకర్ రెడ్డి**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** దేశభాషలందు తెలుగు లెస్స అన్నటువంటి శ్రీకృష్ణదేవరాయలు వారి మాటలు అక్షర సత్యాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు ప్రిన్సిపాల్ గోపతి బాల కృష్ణ మూర్తి పేర్కొన్నారు.శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు తెలుగు భాషా పరిరక్షణ సమితి సంయుక్తంగా ఏర్పాటు చేసినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగు భాషనుసంస్కృతిని సంప్రదాయాల్ని గౌరవించాల్సిన అవసరం ప్రతి తెలుగు వాడిపైన ఉందన్నారు. తెలుగు మాధ్యమాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని తెలుగు భాష వలన విద్యార్థులకు ఎంతో గొప్ప మేలు చేకూరుతుందని ప్రిన్సిపాల్ అన్నారు.తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు,తెలుగు అధ్యాపకులు డాక్టర్ తాళంబేడు సాయి శంకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవ అనన్యమాన్యమని ఆయన తన జీతాన్ని,జీవితాన్ని ప్రజల కోసమే అంకితం చేశారని కొనియాడారు. తెలుగు భాషను వ్యవహారిక భాషగా చేయడం కోసం నిర్విరామంగా కృషిచేసి అనేక పత్రాలు ప్రభుత్వానికి సమర్పించారు.ఎంతోమంది చేత గిడుగు పిడుగు అనిపించుకున్నారు.ఫలితంగా నేడు అన్నిరకాలైన ప్రభుత్వ ప్రైవేటు అధికారిక కార్యకలాపాలన్నీ వ్యవహారిక భాషలోనే నిర్వహిస్తున్నారు. ఇది ఎంతో శుభపరిణామమన్నారు.తెలుగు భాషలోనే విద్యను అభ్యసించడం వలన జ్ఞానార్జన సులభతరమని ఆయన సెలవిచ్చారు.కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి సేగు రెడ్డెప్ప రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష మన శ్వాస వంటిదని తెలుగు భాష లేకపోతే మన సాంస్కృతికి జీవం ఉండదని మన శ్వాసకు ఎంత విలువ ఉందో భాషకు అంతే విలువ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకురాలు శివపార్వతి దేవి తెలుగు భాషను గురించి ప్రసంగించారు.ఇందులో భాగంగా కళాశాల సిబ్బంది,విద్యార్థులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలోకళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ విజయోత్సవ సభను విజయవంతం చేద్దాం.. శ్రీకాంత్ రెడ్డి



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పీలేరు మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం ఉదయం10 గంటలకు పట్టణంలోనివ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో నియోజక వర్గ వ్యాప్తంగా 5000 మందితో విజయోత్సవ కార్యక్రమాన్ని జరుపనున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం ఏఎంసీ చైర్మన్ పురంరామ్మూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డప్ప రెడ్డి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పీలేరు డిపో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఎన్ అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, కూటమి శ్రేణులు ప్రజాప్రతినిధులు పీలేరు సీఐ యుగంధర్, ఎస్సై లోకేష్ పలువురు నాయకులు సభా స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నట్లు ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 13 నెలలకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు పరిచయం చేశారని ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వారన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పీలేరు సీఐ యుగంధర్ మాట్లాడుతూ నియోజవర్గ స్థాయిలో వచ్చే బస్సులు, కార్లు, పలు రకాల వాహనాలు వేర్ హౌస్ గోడౌన్‌లో పార్కింగ్ చేయాలని మార్కెట్ యార్డ్ ఆవరణలో రాకూడదని, ట్రాఫిక్ సమస్య, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.ఈకార్యక్రమానికినియోజకవర్గ మహిళలు కూటమి శ్రేణులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు నల్లారి అభిమానులు క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జయ చంద్రారెడ్డి (జయన్న), రెడ్డి శేఖర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# తపస్య పాఠశాలలో వైభవంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



– ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

**కలికిరి,మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గం, కలికిరి మండలం కె.రెడ్డివారిపల్లెలో గల తపస్య పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు పాఠశాల కరెస్పాండెంట్ యం.రామాంజులు నాయుడు,క్యాంపస్ ఇంఛార్జ్ మోడెం శివ ప్రసాద్‌లసంయుక్త అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు సి.ఆర్.పి కె.మురళీధర్ రావు విచ్చేసి విద్యార్థులకు తెలుగు భాషా గొప్పతనాన్ని, తెలుగు భాష యొక్క పాముఖ్యతను చక్కగా తెలియజేశారు.విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా తెలుగు పాటలు,పద్యాలు,గేయాలు, కవితలు, ఆటలతో తెలుగు బాష గొప్పతనాన్ని వివరించారు.అలాగే సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు తెలుగువారి సాంప్రదాయ దుస్తులుధరించి ప్రత్యేకతను చాటి చెప్పారు. అనంతరంపిల్లలకుమిఠాయిలుపంచిపెట్టారు. ఈ కార్యక్రమంలోపాఠశాలప్రిన్సిపాల్ఎన్.మాధవి, కె.ప్రేమలత,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# సమాజ సేవలకు నిలువెత్తు ప్రతిరూపం స్వర్గీయ పద్మజ

కొనియాడిన వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి – వర్ధంతి వేళ వృద్ధులు,దివ్యాంగులకు దుస్తులు పంపిణీ



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థ వ్యవస్థాపకురాలు స్వర్గీయ పద్మజ 20వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు.దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపాలనీ వికలాంగులను కూడా సకలాంగులుగా సమాజంలో సమన్వయం చేయాలనే తపనతో వారి సంక్షేమం కొరకై 1997లో వెలుగు సంస్థను స్థాపించిన పద్మజ 20వ వర్ధంతి సందర్బంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,పద్మజ సోదరి నీరజ మరియు మిట్టపల్లి కుటుంబసభ్యులు వెలుగు సంస్థకు విచ్చేశారు.ముందుగా పద్మజ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పద్మజ దివ్యాంగులకు,వృద్దులకు సేవ చేయాలనే ఉద్దేశంతో వెలుగు సంస్థను స్థాపించారని తెలియజేస్తూ ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆమె సేవలు నిరంతం కొనసాగుతున్నాయనీ తెలిపారు. అనంతరం వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి మాట్లాడుతూ పద్మజ 20వ వర్ధంతి జరుపుకుంటున్నామని,తను భౌతికంగా మన మధ్యలో లేకున్నా మనందరి హృదయాలలో చిరస్మరణీయంగా ఉంటారని తెలిపారు.ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అందరూ రెండు నిమిషలు మౌనం పాటించారు.తదుపరి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బెంగుళూరులో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అరవింద రెడ్డి మరియు డాక్టర్ సతీష్ రెడ్డి వారి కుమార్తె రిషిక తన మొదటి నెల జీతంతో దివ్యాంగులు బట్టలు, వృద్ధులకు చీరలు మరియు అన్నదానం ఏర్పాటు చేశారు.అనంతరం ఉదయ్ మోహన్ రెడ్డి, భాగ్యలక్ష్మి చేతులు మీదుగా స్వర్గీయ పద్మజ వర్ధంతిని పురస్కరించుకుని పిల్లలకు బట్టలు, వృద్దులకు చీరలు అందజేసి తరువాత అన్నదా నం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ యం.గీత,నీరజ,వార్డెన్ స్వీటీ, వెలుగు సిబ్బంది,చిన్నారులు,వృద్దులు పాల్గొన్నారు.



# దేశభాషలో తెలుగుభాష మధురమైంది, గొప్పది



– కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** స్థానిక చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీకళాశాలలోశుక్రవారం వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగుభాషా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలచే ప్రశంసలందుకున్న తెలుగుభాష చాలా గొప్పదని, అలాంటి తెలుగుభాష మనుగడ నేడు ప్రమాదంలో పడిందని,దానిని పరిరక్షిం చుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. అనం తరం తెలుగుశాఖకు చెందిన అధ్యాపకుడుడాక్టర్ దేరంగుల శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుభాషపుట్టుకను,దాని పరిణా మాన్ని విద్యార్థులకు వివరించి చెప్పారు. మాతృ భాషలో విద్యాభ్యాసం జరగాల్సిన ఆవశ్యకతను గురించి వివరించారు. గిడుగు రామమూర్తి పం తులు లాంటి పోరాట యోధుల వలన భాషాపంˇమైన ప్రజాస్వామ్యం వచ్చి,మన చదువుసంధ్యలు గ్రాంథిక భాష కబంధహస్తాల నుండి బయటపడి, వ్యవహారిక భాషలోకి మారిన ఉద్యమ పోరాటాన్ని తెలియ జేశారు.కేజీ నుండి పీజీ వరకు తెలుగులో విద్యాబోధన జరిగినప్పుడే మన తెలుగుభాష బతికి బట్టకడుతుందనిఆయనఉద్బోధించారు. అనంతరం అధ్యాపకులు డాక్టర్ శైలజ,డాక్టర్ జి.చిన్నారెడ్డి తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఇంకా బోధనబోధనేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురండి

– డాక్టర్ ఎస్.కే.బాషాకు ఏపీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిల సూచనలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషాకు ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల సూచించారు.గురువారం విజయవాడలోని గాంధీ భవన్ నందు ఏపీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం సమావేశం జరిగింది.ఈ సమావేశానికి డాక్టర్ ఎస్.కే.బాషా హాజరయ్యారు.అదేవిధంగా శుక్రవారం వై.ఎస్ షర్మిల,ఏపీ కాంగ్రెస్ మైనార్టీ వ్యవహారాల ఇంచార్జ్ డెస్టాన్ రాజా,వైస్ ఇంచార్జి జావీద్ ముల్లా,మైనార్టీ విభాగం అధ్యక్షులు దాదాగాంధీలను గుర్రంకొండ మండల మాజీ అధ్యక్షుడు సమీరుద్దీనుతోపాటు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మదనపల్లి నియోజకవర్గంలో తాము చేపట్టిన కార్యక్రమాలను డాక్టర్ ఎస్.కే.బాషా షర్మిలకు వివరించగా ప్రత్యేకంగా ప్రశంసించారన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కే.బాషా మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో పార్టీ పటిష్టతపైదృష్టిసారించాలని,మైనార్టీలను ఏకతాటిపై నడిపేందుకు చర్యలు చేపట్టాలని అధిష్టానం దృష్టికితీసుకెళ్లడంజరిగిందన్నారు.అంతర్గత విభేదాలతోనియోజకవర్గంలోకాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇబ్బందికరంగామారిందని,కావునఇక్కడ పరిస్థితులను చక్కబరచాలన్నారు.దీనిపై షర్మిల స్పందిస్తూ సిడబ్ల్యుసి సభ్యుడు మస్తాన్ వలికి మదనపల్లె నియోజకవర్గంలో పరిస్థితులను చక్కపెట్టాలనిఆదేశిం చారు.దీంతోవచ్చే నెల సెప్టెం బర్ 20వ తేదీపైన అన్నమయ్య జిల్లా మరియు మదనపల్లి నియోజకవర్గంలో మస్తాన్ వలి పర్యటిస్తారని డాక్టర్ఎస్.కేబాషాతెలిపారు.రాష్ట్ర మైనార్టీ విభాగం సమావేశం చాలా అద్భుతంగా జరిగిందని,పార్టీ మైనార్టీ విభాగం బలోపేతానికి ప్రముఖులు అందించినసూచనలు,సలహాలుఎంతగానో దోహదపడతాయన్నారు.త్వరలోనే మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం సంతరించుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా మాతృభాష దినోత్సవం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని మాధవరం–1 పార్వతిపురం గ్రామంలోని ఎస్ పి, బి, వి డి ఎయిడెడ్ సభా హైస్కూల్ నందు శుక్రవారం తెలుగు మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కరస్పాండెంట్ మధుసూదన్ మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా వేడుకలు జరిపామని దేశంలో 22 అధికార గుర్తింపు భాషల్లో తెలుగు భాష1966 సం,లో అధికారికంగా గుర్తించారని 1863, ఆగస్టు 29న శ్రీకాకుళం జిల్లా లో తెలుగు భాషకు జీవం పోసిన గిడుగు రామ్మూర్తి జన్మించారని,ఆయన సేవలను గుర్తించుకుంటూ ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించామని కరస్పాండెంట్ మధుసూదన్ తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెలుగు పద్యాలు పాడారు,మాతృభాష గొప్పతనం గురించి విద్యార్థులు నృత్యం తో అలరించారు.



# అల్లా ఆశీస్సులతో ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలి

– బారా షహీద్ దర్గాలో ముస్లింల ప్రార్థనలు



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** ఆధారాలు లేని తప్పుడు మద్యం స్కామ్ కేసులో అక్రమ అరెస్టుకు గురైన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బెయిలు మంజూరు కావాలని ఆకాంక్షిస్తూ ముస్లిం నాయకులు నెల్లూరులోని బారా షహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.శుక్రవారం సాయంత్రం పీలేరు సర్పంచ్ డాక్టర్ ఎస్.హబీబ్ బాషా ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు.అక్రమ అరెస్టుతోరాజమండ్రి కేంద్ర కర్మాగారంలో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి సత్వరం బెయిలు మంజూరై విడుదల కావాలని,అలాగే ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టు నేపథ్యంలో వారి కుటుంబీకులు,అభిమానుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి సిరాజ్ బాష,నాయకులు కలకడ కరీముల్లా,ఆబీద్,కలకడ కాలేషా,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా ముందుకు సాగుదాం

– అధికారులకు ఎంపిడిఓ కృష్ణవేణి పిలుపు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా ముందుకు సాగుదామని ఎంపిడిఓ కృష్ణవేణి పిలుపునిచ్చారు.శుక్రవారం బి.కొత్తకోట పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అక్షర ఆంధ్ర (ఉల్లాస్) ఎంపీడీఓ ఆధ్వర్యంలో వీటీలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అక్షరాస్యత తరగతులు త్వరగా ప్రారంభించాలని,ప్రతి రోజు బోధన సాగేలా చూడాలని,ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు.నిరంతరం ఏపీఎం,ఏపీఓల పర్యవేక్షణ ఉండాలన్నారు.వాచక బోధనతో పాటు,ఫైనాన్సియల్,డిజిటల్,ఫంక్షనల్ లీటరసీపైన కూడా అవగాహన కలిగించాలని,2029 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాదించాలని ఆమె నొక్కి వక్కాణించారు.బోధన నిరంతరం సాగాలని సూచించారు.ఐసీడీఎస్ సూపెర్వైజర్,వెలుగు సీసీ వయోజనుల విద్య ఆవశ్యకత గురించి చక్కగా వివరించారు.ఏపీఎం,ఏపీఓలు వీటీలకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఎంఈఓ రెడ్డి శేఖర్, ఏపీఎం,ఏపీఓ,సీడీపీఓ,ఉపాధి హామీ సిబ్బంది, ఐసీడిఎస్ సూపెర్వైజర్లు,వీటీలు,వీఓఎస్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిలతో సింగం రామకృష్ణా రెడ్డి భేటీ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డిని అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన రాష్ట్రకిసాన్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి శుక్రవారం ఆంధ్రరత్న భవన్‌లోని పిసిసి కార్యాలయంలో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి అన్నమయ్య జిల్లా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను షర్మిల రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అందకపోవడం,వ్యవసాయ పరికరాలు,ఎరువులు,రసాయనాలు మద్ధతు ధరలకే రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేయాలని కోరారు. అలాగే అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తగిన సూచనలు కూడా పిసిసి అధ్యక్షురాలు ఇచ్చారన్నారు. పార్టీ పటిష్టత కోసం గ్రామస్థాయిలో శక్తివంతమైన కమిటీలు ఏర్పాటు చేయాలని,రైతుల సమస్యలను ప్రజల ముందు బలంగా వినిపించాలని షర్మిలా రెడ్డి సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి పలు జిల్లాల కిసాన్ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

## భద్రకాళి ఆలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అమ్మలగన్న అమ్మ భద్రకాళి అమ్మవారికి శుక్రవారం, పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విశేషాది పూజారి కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకం పుష్పాభిషేకం కుంకుమార్చన మొదలగు కంకర్యాలను నిర్వహించారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని చూడముచ్చటగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని స్వయంగా వారే కుంకుమార్చన నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వహకులు నిర్వహించారు.

## సంఘమిత్రలు నిర్దేశిత సమయానికి డేటా పూర్తి చేయండి

ఏపిఎం గంగాధర్



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని సంఘ మిత్రలు మహిళా సంఘాల సభ్యుల వివరాలను స్టార్టప్ డేటాలో పొందుపరచాలని ఏపిఎం గంగాధర్ సూచించారు. శుక్రవారం సంఘ మిత్రలతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని నిర్దేశిత సమయానికి డేటా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ అర్హతలు ఉన్న సంఘాల పేర్లను వివరించారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి రుణ సౌకర్యం కల్పించడానికి సహకరిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా మహిళా సంఘాలకు అందిస్తున్న పలు రకాల రుణాల సద్వినియోగం పై సంఘ మిత్రలకు వివరించారు. ఈ సమీక్షలో సీసీలు కత్తి నరసింహులు, రమణ, భాష, ఆదిలక్ష్మి మండలంలోని సంఘ మిత్ర లు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరులో పలు వినాయక మండపాలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరులో వినాయక చవితి వేడుకలలో భాగంగా శుక్రవారం స్థానిక పట్టణంలోని కొత్త బజార్ రాయల్ స్ట్రీట్ చిన్నపిల్లల దేవాలయం సిల్వర్ బెల్స్ స్కూల్ పక్కన, లాలా పేట ఆంజనేయస్వామి గుడి వీధిలో, బలిజవీధి, పగడాలపల్లి కనకదుర్గ లేతు దగ్గర ఇమామ్ సాహెబ్ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్ని సందర్శించి స్వామివారిని దర్శించుకునిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు బత్యాల ను శాలువాలుపూలమాలతోఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన బత్యాల ను స్థానికులు ముందుగా మేళతాళాలతో బాణాసంచా పేలుస్తూ పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అలాగే వినాయక మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భక్తులు ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామస్తులపై కోపంతో గుడికి తాళం వేసిన పూజారి



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని మద్దినాయుని పల్లి పంచాయతీ బూడిదగడ్డపల్లెకి చెందిన అర్చకుడు ఆలయ పూజారి గ్రామస్తులపై కోపంతో వినాయక చవితి రోజున సంగమేశ్వర స్వామి గుడికి తాళం వేశారు. పండుగ సందర్భంగా గ్రామ ప్రజలు అందరూ కలిసి ఆలయ తాళంతొలగించాలనిఆలయ పూజారిని వేడుకున్నారు. స్పందించని అర్చకుడు పైగ్రామప్రజలుములకలచెరువుఎస్సైనరసింహుడుకుసమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన ఎస్సై గ్రామానికి వెళ్లి సమస్యను పరిష్కరించారు.

## చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించండి

స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజాలు సుడిగాలి పర్యటన చేశారు. శుక్రవారం స్వామిత్ర కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ గోపి దిన్నె హై స్కూల్ లో మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థుల విద్యా విధానంపై ఆరా తీసి సత్ఫలితాలుకు అధ్యాపకులు కృషి చేయాలన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ల లో తనిఖీలు నిర్వహించి చిన్నారుల హాజరు వారికిస్తున్న పౌష్టికాహారం, మెనూ పై కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పక్కా గృహాలనిర్మాణాలనుపరిశీలించి లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ సొమ్ముతో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులుక్షేత్రస్థాయిపర్యటనలతోసమస్యలు గుర్తించి పరిష్కరించాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ నాగ సుబ్బరాయుడు, హౌసింగ్ ఏఈ సుజాత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బిందు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలి

రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సతీమణి చమర్తి శోభ



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలంబీ ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని, ఆ గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా, ఆరోగ్యకరంగా ఉండాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుసతీమణి చమర్తి శోభ ఆకాంక్షించారు. శుక్రవారం సుండుపల్లె మండలం గణేష్ మండపం కమిటీ సభ్యుల మరియు తెలుగు తమ్ముళ్ల ఆహ్వానం మేరకు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ సకల విఘ్నాలు తొలగిపోయి ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని, అలాగే గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు చేపట్టే పనులుఎటువంటి ఆటంకం కలగకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ ఈ వినాయక చవితితో ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు వినాయక మండపం కమిటీ సభ్యులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

100 మంది కవుల చిత్రాలతో వినూత్నంగా ప్రదర్శన



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** 100 మంది కవుల చిత్రాలతో వినూత్నంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సంబేపల్లి ఆదర్శ పాఠశాల నందు ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ నేతృత్వంలో వినూత్న పద్ధతిలో నిర్వహించిన వేడుకలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు. వందమంది శతక కవుల చిత్రాల ప్రదర్శనతో తెలుగు తల్లికి నీరాజనాలు అర్పించారు. తెలుగు ప్రధాన ఉపాధ్యాయురాలు సుశీల ఉపాధ్యాయులు రమణయ్య, ప్రసాద్ ఇతర ఉపాధ్యాయ ఉపాధ్యా యేతర బృందం విద్యార్థులు సమష్టిగా కలసి ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తెలుగు పద్యాలు పాటలు సంప్రదాయ నృత్యాల ఎంతో అలరించాయి. హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు ఆగస్టు 29 సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను పిడి షామీర్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## క్రీడాభివృద్ధికి సహకారం అభినందనీయం

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** పాఠశాలలో క్రీడాకారుల ప్రతిభ ను గుర్తించి క్రీడాభివృద్ధికి సహాయ సహకారాలందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయరాలు షకీరా బేగం పేర్కొన్నారు. మండల కేంద్రమైన సుండుపల్లె జిల్లాపరిషత్‌ఉన్నతపాఠశాలపూర్వవిద్యార్థి అమెరికాలో స్థిరపడ్డ తిమ్మసముద్రం వాసి తాతినేని బాలాజీ నాయుడు పాఠశాల పి డి రాధారాణి వినతి మేరకు 40వేల రూపాయల విలువ చేసే క్రీడాకారుల దుస్తులు, హ్యాండ్ బాల్ క్రీడా పరికరాలను క్రీడా దినోత్సవం సందర్భంగాశుక్రవారం విద్యార్థులకు పంపిణి చేశారు. పాటశాలలో హకీ క్రాడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులార్పించారు. ఈ సందర్బంగా ఉధ్యాయులు మాట్లాడుతూ క్రీడాకారులకు క్రీడా దుస్తులు, క్రీడా పరికరాలు ఉచితంగా అందజేయడం దాత దాతృత్వానికి నిదర్శన మన్నారు. క్రీడా దినోత్సవంసందర్భంగానిర్వహించినక్రీడాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుని రాధారాణి మెడల్స్ అందజేశారు.



## కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతికి ఘనసన్మానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** గణేశుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,ఆయన తనయుడు పసుపులేటి శశి కుమార్లు ఆకాంక్షించారు.పట్టణంలోని ఆరో వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని వినయ్,శశి కుమార్ల ఆహ్వానం మేరకు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన తనయుడు పసుపులేటి శశికుమార్లు సందర్శిం చారు.వారికి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. బాణాసంచా పేల్చి,హారతితో సాదర స్వాగతం పలికారు. అనంతరం వినాయకుని విగ్రహం వద్ద పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ ప్రతి ఏడాది తెలుగు రాష్ట్రాల ప్రజలు వినాయక చవితిని అత్యంత ఘనంగా నిర్వహించు కోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.అదేవిధంగా ఈ ఏడాది కూడా ప్రజలు ఈ వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కుల,మతాలకు అతీతంగా ఈ వినాయక చవితి వేడుకలలో పాల్గొనడం, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బివైఎస్ నాయకులు పునీత్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని నిమర్జనం



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలంలో పలు గణనాథుల నిమజ్జనకార్యక్రమాలనుఅంగరంగవైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుల విగ్రహాలను వాడవాడలా ఊరేగిస్తూ భక్తి పాటలు భజనలతో ఉల్లాసంగాకార్యక్రమాన్నినిర్వహించారు.వీధులలోఊరేగింపుగా వచ్చిన గణ నాథులకుభక్తులుటెంకాయలుసమర్పించిమొక్కులు తీర్చుకున్నారు. పలు వినా యకమండపాలవద్ద అన్నసంతర్పణ కార్యక్రమాలుఘనంగా నిర్వహించారు.

### ఉల్లాసంగా..ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమం

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలోని రంగసముద్రం రోడ్డు నందు గల శ్రీ కార్తికేయ పెట్రోల్ బంకు సమీపంలో బి.కొత్తకోట పట్టణం పోకనాటి వీధి యువత ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా శుక్రవారం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతిఏడాదివినాయక చవితి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.ఈ ఏడాది సైతం గణేశుడి ప్రతిమను ఏర్పాటు చేసి ప్రతిరోజు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేస్తున్నా మన్నారు.నిమజ్జనం జరిగే వరకు నిత్యపూజలు నిర్వహిస్తామన్నారు.కావున భక్తాదులు స్వామివారిని దర్శించుకుని,తీర్థప్రసాదాలు స్వీకరించి లం బోదరుడి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.



# పీలేరులో రేపు వినాయకుని విగ్రహాల ఊరేగింపు



**పీలేరు మేజర్‌న్యూస్ :** పట్టణంలో ఆదివారం వినాయకుని విగ్రహాలు ఊరేగింపు సాయంత్రం నిమజ్జనం జరగనుంది. బుధవారం పీలేరులో 83 ప్రాంతాలలో భారీ ఎత్తున విగ్రహాలను ప్రతిష్టిం చారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల లో 103 ప్రాంతాలలో వినాయకుని ప్రతిమలు ప్రతిష్టించారు. ఇదివరలో విగ్రహాలు ప్రతిష్టించి మూడవరోజు ఊరేగింపు గా తీసుకెళ్లి అయ్యప్ప నాయని చెరువులో నిమర్జనం చేసేవారు. ప్రస్తుతం ఈ వారంలో మధ్యలో శుక్రవారం శనివారం రావడంతో దినబలం సరిగా లేనందున ఉత్సవ కమిటీ వారు ఆదివారం నిమజ్జనం చేయు టకు తీర్మానించారు. ఊరేగింపు సమయంలో ఆయా ప్రాంత వాసులు ఒకరిపై ఒకరు కోడిగుడ్లు విసురుకోవడం మందు తాగి గొడవలు చేయడం రంగులు చెల్లుకోవడం నిషేధించారు. ఈ సంవత్సరం కూడా కేరళ వాయిద్యాలు బళ్లారి డ్రమ్ములు, డీజేలు పిల్లనగ్రోవి, మహిళా నాట్యాలు ఉంటాయి. నిమజ్జన ప్రదేశం అయిన చెరువులో పంచాయతీ వారు సర్వే చేసి విద్యుత్ దీపాలు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ యుగంధర్ అదనపు బలగాలను రప్పించి శాంతిభద్రతల ఏర్పాటు చేయనున్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీవారినగర్ గణేశుడి నిమజ్జనోత్సవం

### కన్నులపండుగలా సాగిన స్వామివారి శోభాయాత్ర - లడ్డును వేలంలో రూ.20 వేలకు దక్కించుకున్న శ్రీకంఠ రెడ్డి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలో గల శ్రీవారి నగర్ గణేశుడి నిమజ్జ నోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.శు క్రవారం ఆధ్యాత్మిక వాతావరణంలో లడ్డువేలం పాట కొనసాగింది.ఈ లడ్డు వేలంపాటలో పెద్ద లడ్డును రూ.20 వేలకు ముత్ర శ్రీకంఠ రెడ్డి,చిన్న లడ్డును రూ.6 వేలకు పుంజూరు నలపరెడ్డిలు దక్కించుకున్నారు.వారికి గణపతి ఉత్సవ కమిటీ శ్రీవారినగర్‌ప్రజలసమక్షంలో ఘనంగా సన్మానించి



లడ్డులను అందజేశారు. ఆనంతరం గణేష్ శోభా యాత్ర అంగరంగ వైభవంగా ముందుకు సాగింది. మల్లారెడ్డి డ్రమ్స్,చెక్క భజనలు,కోలాటం, బాణా సంచా పేలుళ్ల,భక్తులు,యువత కేరింతల నడుమ గణేష్ మహారాజ్‌కీ జై అనే నినాదాలతో ఊరేగింపు ముందుకు సాగింది.శ్రీవారి నగరులో ప్రతి ఏటా అనవాయతీగా జరిగే చవితి వేడుకలు ఈ ఏడాది కూడా అట్టహాసంగా భక్తిశ్రద్ధలకు అద్దంపట్టేలా కొనసాగాయి.శ్రీవారి నగర్ నుండి బయలు దేరిన శోభాయాత్రకొండామర్రిపల్లిచెరువువద్దకు చేరుకొని అక్కడ నిమజ్జనం చేశారు.ఈ ఊరేగింపు కార్యక్ర మానికిశ్రీవారినగర్‌ప్రజలు,స్వామివారి భక్తులు యువత,విద్యార్థులు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్లకు తీవ్రనష్టం

### ఆటో డ్రైవర్లకు ఈయస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి - ఏఐటీయూసీ నాయకులు సాంబశివ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ముబారక్

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మహిళలకు ఫ్రీ బస్ పథకం పేరుతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కటుం బాలను ఆదుకోవాలని ఆటో డ్రైవర్లకు ఈయస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటోలకు ఎఫ్.సి సేవలు మదనపల్లి ఆర్టీవో కార్యాలయంలోనే చేయాలని సెప్టెంబర్ 1న రాజంపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల సమస్యలపై స్పందించాలని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముబారక్,ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం బాషాలు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పథకం పేరుతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకోవడానికి సెప్టెంబర్ 1న రాజంపేట పర్య టనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు రావాలని కోరారు.శుక్రవారం బి.కొత్తకోటలో ఆటో డ్రైవర్లతో ఏఐటీయూసీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలోని అధికార



కూటమి ప్రభుత్వం 2025 ఆగస్టు 15 నుండి రాష్ట్రంలోని మహిళలందరికి ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయా ణాన్ని అమలు చేస్తున్నదని,దీనిని ఆటో వర్కర్స్ యూనియన్లుగా స్వాగతిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఆటో డ్రైవర్లు మరియు మోటరు కార్మికుల విజ్ఞప్తిని పరిశీలించి ఆగస్టు 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో అందరికి న్యాయం జరిగేలా ఆటో డ్రైవర్ల సమస్యలపై చర్చ జరపాలని కోరారు.చదువుకున్న లక్షలాది మంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడంతో స్వయం ఉపాధిగా ఆటోలు,వ్యానులు,ట్యాక్సీలను ప్రైవేట్ ఫైనాన్స్ నుండి అప్పులు తీసుకుని మారుమూల గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు ప్రయా ణీకులను చేరవేస్తూ ప్రభుత్వానికి కోట్లాది రూపాయులు పన్నులు చెల్లిస్తూ కంటి మీద కునుకులేకుండా కుటుంబాలను పోషించుకుంటు న్నారని తెలిపారు.ఆటోలకు ఎఫ్.సి సేవలు మదన పల్లి ఆర్టీవో కార్యాలయం కాకుండా రాయచోటిలో చేయడం మానుకోవాలని,మదనపల్లి ఆర్టీవో కార్యాలయంలోనే యదావిధిగా ఎఫ్ సి సేవలు కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి ,ఏఐటీయూసీ బి.కొత్తకోట మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ,ఆటో డ్రైవర్లు చిన్న నరసింహులు, ఆంజ నేయులు,చంద్రశేఖర్,ఆనంద్, నాగిరెడ్డి, హుస్సేన్, అరుణ్ కుమార్, నిస్సార్ ,శ్రీనివాసులుపాల్గొన్నారు.

# వైకోటకు స్త్రీశక్తి బస్సును నడపించండి

### ఏపీఆర్‌టీసీ డిఎంకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు - వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి కార్యక్రమం అని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గంకార్యదర్శి ఎం జయరామయ్య తెలిపారు. అలాగే ఓబులవారిపల్లి మండలం వై కోట గ్రామంలో సుమారు 2వేల కుటుంబాలు 5వేల ఆరువందల మంది ప్రజలు ఉన్నారు. ఇలాంటి గ్రామాలకు బస్సు నడపాలని స్థానికులు కోరుకుంటున్నారు .వై కోట ప్రాంతం నుంచి విద్యార్థులు పేదలు వ్యవసాయ కూలీలు బడుగు బలహీన వర్గాల వాళ్ళు ప్రతి దినం కోడూరు కి వెళ్లి అలాంటివారికి ప్రయోజనకరంగా ఉంటుందని తెలియజేశారు. వైకోట ప్రాంతానికి వెళ్లే దారిలో చాలా వరకు గ్రామాలు ఉన్నాయి. అనంతరాజుపేట రామయ్య పాలెం నారాయణ రాజు పోడు చలం పాలెం వెంగమరాజు పోడు కండ్రిక సున్నపురాళ్లపల్లె అద్దెపల్లి తదితర గ్రామాల వారికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలియజేస్తున్నారు .అలా జరగని పక్షంలో వైకోట గ్రామం మహిళలతో వ్యవసాయ కార్మిక సంఘం



ఆధ్వర్యంలో కోడూరు బస్టాండు దగ్గర నిరసన తెలియజేస్తామని ఎం జయరామయ్య వ్యవసాయ కార్మికసంఘంనియోజకవర్గకార్యదర్శికె వెంకట రమణమల్లికావెంకటరమణ కటారి గోపాల్ మేకల రామయ్య రమణ తదితరులు డిమాండ్ చేశారు.

# చైతన్య స్వచ్ఛంద సంస్థలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని చైతన్య స్వచ్చంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు మరియు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు,పిల్లలు గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అమ్మ ప్రేమ, తెలుగు ఆత్మీయత తెలుగు,అనుబంధం తెలుగు,ఇది లేదంటే లేదు వెలుగు. ఎంతోమంది తెలుగు కవులు ఉన్న మన తెలుగు రాష్ట్రాలలో కుటుంబ వ్యవస్థ నుంచి తెలుగు పట్ల పిల్లలకు అవగాహన కలిగించి మమ్మీ డాడీ అని కాకుండా అమ్మనాన్న అనే సంస్కారం తల్లిదండ్రుల నుంచి రావాలన్నారు. ప్రపంచంలోనే తెలుగు మాట్లాడే వాళ్లు నలుమూలల వెళ్లిన ఉంటారని అందుకే ప్రపంచ భాషలలో 16వ స్థానం తెలుగు భాష అని కొనియాడారు. ఇందులో భాగంగా పిల్లలు ఉపన్యాసాలతో తెలుగు పాటలతో తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు,చిన్నారులు పాల్గొన్నారు.

# తెలుగు భాష దినోత్సవ వేడుకలు

## శ్రీ నలంద పాఠశాల



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండల కేంద్రమైన స్థానిక శ్రీ నలంద పాఠశాలనందుతెలుగు భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్.వెంకటేష్ తెలియజేశారు. సభాధ్యక్షులు కరస్పాండెంట్ శ్రీ బాలు గారి వెంకటసుబ్బయ్య పాల్గొని తెలుగు భాష ఔన్నత్యాన్ని మాధుర్యాన్ని భాషా దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్.వెంకటేష్ మాట్లాడుతూ తెలుగు భాషా మాధుర్యాన్ని గురించి వివరించారు. తెలుగు భాష అజంత భాషగా భారతదేశంలో వెలసిందని అది ద్రావిడ భాష కుటుంబానికి చెందినదని గ్రాంధిక భాష నుండి వ్యవహారిక భాషగా గిడుగు వారు చేసిన సేవ ఎంతో గొప్పదని తెలియజేశారు. అనంతరం సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ కల్లూరు బాల ఎల్లారెడ్డి మాట్లాడుతూ గిడుగు రామమూర్తి గారు తెలుగు భాషకు చేసిన సేవల గురించి విపులంగానూ గిడుగు వారి జీవిత చరిత్ర ను సవివరంగా తెలియజేశారు. ముఖ్య అతిథి గిడుగు వారి చిత్రపటానికి పూలమాల సమర్పించినివాళులర్పించారు. ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు గిడుగువారికినివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలనుప్రదర్శించారు. ఈసాంస్కృతికకార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులనుపలువురినిఆకట్టుకున్నాయికార్యక్రమంలోఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పెద్దపల్లి వెంకటసుబ్బయ్య , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు